ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 11
సంచిక : 71
పేజీలు : 3

ఆదివారం, అక్టోబర్ 12, 2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## రౌడీ(ప్రభుత్వ) టీచర్ సస్పెండ్

### -కేసు నమోదు -టి మీడియా కధనం కు స్పంధన



**టి మీడియా, అక్టోబర్11, ఖమ్మం :**

నేలకొండపల్లి మండలం సుర్దేపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా పనిచేస్తూ, ప్రస్తుతం జిల్లా విద్యాధికారి కార్యాలయంలో డిప్యుటేషన్ పై పనిచేయుచున్న టి. లక్ష్మణ్ రావు ను సస్పెండ్ చేస్తూ జిల్లా విద్యాధికారిణి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ శనివారం ఉత్తర్వులు జారీచేశారు. టి. లక్ష్మణ్‌రావు, స్కూల్ అసిస్టెంట్, తన హెడ్‌క్వార్టర్ వదిలి కొణిజర్ల సమీపంలోని క్రాకర్స్ దుకాణానికి వెళ్ళి, ఇతరులతో కలిసి వాగ్వివాదం చేయటంతో పాటు, అసభ్యపదజాలంతో

మిగతా 3లో

# కేసీఆర్ -కన్నుపడితే చెట్లు మాయం

**టీ మీడియా, అక్టోబర్ 11, ప్రత్యేక ప్రతినిధి:** ఆయన బయటకు సామిల్ యాజమానిగా మాత్రమే తెలుసు. లోపల మాత్రం అక్రమంగా కలప సేకరణ, తప్పుడు వివరాలతో జీఎస్టీ బిల్లు తయారు చేయడం, ఆపై హైదరాబాద్ బండ్లగూడాకు పంపి అక్కడ ఏజెంట్ ద్వారా విక్రయం చేస్తున్నారు. ఇందుకోసం ఆయన వినియోగించే లారీలు ఒకే నంబర్‌తో ఉండటం గమనార్హం. కేసీఆర్ గా పేరుగాంచిన ఇతను గత 10 ఏళ్లుగా 24/7 ఈ వ్యాపారాన్ని గుట్టుచప్పుడు కాకుండా కొనసాగిస్తున్నాడు. ఇందుకు రోడ్లు భవ నాలు శాఖ లోని కొందరి సహకారం ఉన్నట్లు తెలుస్తోంది.చర్యలు లేకపోవడం వెనుక రాజకీయ అవినీతి, అధికారుల సహకారం ఉన్నట్లు తెలుస్తోంది. కేసీఆర్ కన్ను పడితే చెట్టు మాయం అనే పేరు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రసిద్ధి చెందింది. ఇందుకు సంబంధించిన వివరాలు పరిశీలిస్తే...



### -ఖమ్మం టూ బండ్లగూడా సరఫరా
### -నకిలీ వివరాలతో జీఎస్టీ బిల్లులు - ఒకే నంబర్‌తో పలు వాహనాలు


ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నాలువైపులా హైవే నిర్మాణం, రోడ్ల విస్తరణ, కరెంట్ అంతరాయాలు లాంటి వాటితో పాటు కొన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోని భారీ చెట్లను నరికివేస్తున్నారు. వీటిని వేలం ద్వారా కలప విక్రయించాలి. అయితే అందుకు విరుద్ధంగా జరుగుతోంది. ఆ పరిస్థితిని ఆసరాగా తీసుకొని అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. అందుకు ఉదాహరణగా ఖమ్మం నగరంలోని డిపో రోడ్%–%బైపాస్ మధ్యలో ఉన్న జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యాలయంలో 2024 సెప్టెంబర్‌లో నరికిన చెట్ల వ్యవహారం నిదర్శనం. ప్రభుత్వ కార్యాలయ ఆవరణలో నరికిన ఆ చెట్ల కలపను హైద్రాబాద్‌లోని బండ్లగూడాకు అమ్మివేశారు. ఈ నరికి వేత అదే ఆవరణ లో ఉన్న రోడ్లు భవనాలు శాఖ కార్యాలయ అధికారి కనుసన్న ల్లో జరిగినట్లు తెలుస్తోంది.ఆర్ అండ్ బి శాఖ కలప

**అక్రమాల కు దత్తపుత్రుడు కేసీఆర్ అనే పేరుంది**

అందుకోసం నగరానికి చెందిన ఒక సా మిల్‌లో కలప కొనుగోలు చేసినట్లు చూపిస్తూ ఇన్వాయిస్ నంబర్ లేకుండా జీఎస్టీ నంబర్‌తో బిల్లు తయారు చేశారు. తెలంగాణలోని ఖమ్మం ఆర్టీఓ రిజిస్ట్రేషన్ నంబర్ 365 కలిగిన లారీకి వేబిల్లు తయారు చేశారు. 20 టన్నులుగా వేబ్రిడ్జి బిల్లులో ఉండగా, వేబిల్లులో 14 టన్నులుగా రాశారు. విలువ లక్షల్లో ఉండాల్సిన చోట కేవలం ?28,000 మాత్రమే బిల్లులో పేర్కొన్నారు. నాలుగు లారీలను 'ఒకే' అన్నట్లు చూపించారు. ఇదే తరహాలో 10 ఏళ్లుగా కొంతమంది అటవీ శాఖ అధికారుల సహకారంతో వేల చెట్లు నరికి అక్రమ విక్రయం చేసినట్లు సమాచారం.

మిగతా 3లో





Bill To:
MD . THAR,
Bandlagude,
Hyderabad.
State: 36, TELANGANA.

Tax Invoice

Invoice No :
Place of Supply : 36-TELANGAN
Date : ৭-৭-২৬

| Sl. No. | Item Name | HSN/SAC | Quantity @ Tons | Price @ Ton | Total (in sub) | GST @ 0% |
|---|---|---|---|---|---|---|
| 1 | FUEL WOOD | 4401 | 14 | 2,000 | 28,000 | 0.00 |

## అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

### -మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**టీ మీడియా, అక్టోబర్ 11, ఖమ్మం**

:అభివృద్ధి పనుల్లో వేగం పెంచి, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంత్రివర్యులు, శనివారం ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ పరిధి 42వ డివిజన్ లో పర్యటించి మునిసిపల్ సాధారణ, టియుఎఫ్ఐడిసి నిధులు 92 లక్షలతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్లు, సీసీ సైడ్ డ్రైన్ లు, వాటర్ సప్లై పైప్ లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూలి ఖమ్మం నగర కార్పొరేషన్ పరిధిలో మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని, ప్రజల సౌకర్యవంతమైన జీవనానికి సిసి రోడ్లు పెద్ద ఎత్తున నిర్మిస్తున్నామని, భవిష్యత్తుకు అనుగుణంగా కొత్త రోడ్లు, డ్రైయిన్లు నిర్మిస్తున్నామని తెలిపారు. 6వ డివిజన్ పరిధిలో పూర్తి స్థాయిలో రోడ్డు డ్రైన్ నిర్మాణ పనులు పూర్తి చేస్తామని అన్నారు. విద్యార్థులకు మైరుగైన విద్య అందించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, బెస్ట్ అవెలెబుల్ స్కూల్ విద్యార్థులు, ఫీజు రిఅంబర్స్ మెంట్ సమస్యలను మంత్రి వర్గ క్యాబినెట్ లో చర్చించామని, గత ప్రభుత్వం చేసిన బకాయిల వలన ఈ ప్రభుత్వం పెద్ద మొత్తంలో



అప్పులు చెల్లించవలసిన పరిస్థితి వచ్చిందన్నారు. విద్యార్థులు భవిష్యత్తు కోసం ముఖ్యమంత్రి నిధులు విడుదల చేస్తారని అన్నారు. నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులు నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు. ఖమ్మం నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రజలంతా తమ వంతు సహకారం అందించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, రోడ్ల వెడల్పుతో నగరం సుందరంగాను, ప్రజలకు సౌకర్యవంతంగాను ఉంటుందన్నారు. రోడ్ల వెడల్పు తో ప్రాంతం అభివృద్ధి చెందుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహర, స్థానిక కార్పోరేటర్ పాకాలపాటి విజయనిర్మల శేషగిరిరావు, తదితరులు పాల్గొన్నారు.

## యజ్ఞంలాగా పారిశుద్ధ్య పనులు

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
-డ్రైయిన్ పూడికతీత పను పూర్తి చేయాలి
-కాలినడకన తిరుగుతూ పరిశీలన

**టీ మీడియా, అక్టోబర్ 11, ఖమ్మం:**నగరంలో మరింత మెరుగ్గా పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టేందుకు ఈ నెల 13 నుంచి పది రోజుల పాటు ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ చేపట్టామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. నగరంలో శనివారం ఉదయం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి బైపాస్ రోడ్, సారధినగర్, ఎఫ్.సి.ఐ. గోడౌన్ రోడ్ ల నందు కలినడకన తిరుగుతూ జిల్లా కలెక్టర్ పర్యటించారు. రోడ్ లకు ఇరువైపులా సైడ్ డ్రైన్ లు, చెత్త, పిచ్చి మొక్కలు, మట్టి పేరుకుపోయిన రోడ్డులను కలెక్టర్ పరిశీలించారు. నగరంలో చేపట్టే ప్రత్యేక పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

అనంతరం ప్రధాన రహదారులు, సెంట్రల్ డివైడర్స్, జంక్షన్ నందు పేరుకపోయిన మట్టిని శుభ్రపరిచే అధునికమైన పవర్ స్వీపింగ్ యంత్రాల పని తీరును ఎఫ్.సి.ఐ. గోడౌన్ రోడ్డులో క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్



దురిశెట్టి మాట్లాడుతూ

ఖమ్మం నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని నగర వ్యాప్తంగా పేరుకు పోయిన చెత్తను శుభ్రం చేసి, మురుగునీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నగరంలోని ప్రధాన రోడ్లు, అంతర్గత రోడ్లలో ఎక్కడ చెత్త ఉండకుండా శుభ్రం చేయాలని, వర్షాల వల్ల పేరుకుపోయిన మట్టి తొలగించాలని అన్నారు. కార్మికులు, జవాన్ వారీగా రోజుకు డివిజన్ల లో ఏ ప్రాంతంలో ఎంతమేర రోడ్లు, కాలువలు శుభ్రం చేయాలో కార్యాచరణ చేయాలని అన్నారు. మున్సిపల్ శాఖ లోని ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధతో పారిశుద్ధ్య డ్రైవ్ చేపట్టాలని అన్నారు. చెత్త తో ఉన్న ప్రాంతాలను శుభ్రం చేసే ముందు, శుభ్రం చేసి తర్వాత ప్రజలకు తేడా తెలిసేలాగా

మిగతా 3లో

# బాలికలదే భవిష్యత్తు



**-కేజీబీవీ ప్రత్యేక అధికారిణి బండారు ఇందిర**

**టి మీడియా, అక్టోబర్ 11,ముదిగొండ :** రాబోయే కాలంలో భవిష్యత్తు మొత్తం ఆడపిల్లలదేనని అపారమైన అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆకాశమే హద్దుగా ఎదగాలని న్యూ లక్ష్మీపురం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రత్యేక అధికారిని ఇందిరా అన్నారు.యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ ఎయిడ్ సంస్థ ఆధ్వర్యంలో అక్టోబర్ 11 అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా స్థానిక న్యూ లక్ష్మీపురం కస్తూర్బా బాలిక విద్యాలయంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ప్రత్యేక అధికారిని ఇందిరా మాట్లాడుతూ బాలికలు ఎదుర్కొంటున్న లింగ అసమానతలు అయిన విద్య, పోషణ, చట్టపరమైన హక్కులు, వైద్య సంరక్షణ, రక్షణ, హింస, బలవంతపు బాల్య వివాహం లపై, వివక్షతపై అవగాహన పెంచడం ఈ దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు బాలికలు, యువతులు వారివారి రంగాలలో ప్రచారం, పరిశోధనలకు సంబంధించి సాధించిన అభివృద్ధిని ప్రతిబింబించేలా ఈ దినోత్సవ వేడుకలు తమ పాఠశాలలో చేస్తున్నట్లు ఆమె తెలిపారు. యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సంస్థ కోఆర్డినేటర్ కే శ్రీనివాస్ మాట్లాడుతూ బాలికలను అన్ని రంగాల్లో ముందు ఉంచడానికి తమ సంస్థ తరఫున నిరంతరం క్షేత్రస్థాయిలో సంబంధిత శాఖల వారి సహాయ సహకారాలతో పనిచేస్తున్నామని తెలిపారు బాలివివాహాలను బాలలపై లైంగిక దాడులను బాలల అక్రమ రవాణాను నిరోధించడానికి వారికి రక్షణగా అండగా సంస్థ పనిచేస్తుందని తెలిపారు బాల్యవివాహాలను నిర్వహించే వారిపై ప్రోత్సహించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు ఎవరైనా బాల్య వివాహాలు నిర్వహిస్తున్నట్లయితే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 10982 లేదా పోలీస్ డయల్ 100కు ఫోన్ చేసి తెలపాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా హిందూ ముస్లిం క్రిస్టియన్ తదితర మత పెద్దలు సహాయ సహకారాలతో 2030 కల్లా బాలివివాహాలు లేని ఖమ్మం జిల్లాను చూడడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పూజారి నల్లాన్, చక్రవర్తుల కార్తీక్ చార్యులు, పాస్టర్ డేవిడ్ రాజ్, మరియు ఖాజీ అబ్దుల్లా, పాల్గొని బాల్యవివాహాలను ఏ మతం కూడా ప్రోత్సహించదని కావున ఎవరూ బాల్యవివాహాలు చేసుకోవద్దని తాము కూడా బాల్య వివాహాలు చేయబోమని ప్రతిజ్ఞ చేశారు.అనంతరం ప్రత్యేక అధికారిని ఇందిరాకు మరియు కమిటీ చైర్పర్సన్ కి మత పెద్దల చేతుల మీదుగా శాలువా, బొకేతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎయిడ్ సంస్థ కోఆర్డినేటర్ కె శ్రీనివాస్ సభ్యులు రామదాసు రవిచంద్ర , పూజారి నల్లన్ చక్రవర్తుల కార్తీక్ చార్యులు, పాస్టర్ డేవిడ్ రాజ్, మసీదు కాజీ అబ్దుల్లా, మల్ల లక్ష్మీ, కేజీబీవీ ఉపాధ్యాయునులు విద్యార్థులు తదితరులు సిబ్బంది పాల్గొన్నారు.



## పోలీసుల సమక్షంలో - బినామి ఉసిక కాంట్రాక్టర్ దాడి

**-జిల్లా కాంగ్రెస్ నాయకులు గురజాల గోపి**

**-రాంప్ ను వెంటనే రద్దు చేయాలి**

**టి మీడియా,అక్టోబర్ 11,మణుగూరు:**పినపాక నియోజకవర్గం కమలాపురం గ్రామానికి చెందిన రైతు మునిగల నాగేశ్వరరావు పై పోలీస్ స్టేషన్లోనే బినామీ కాంట్రాక్టర్ గంట రమేష్ అనే వ్యక్తి దాడికి పాల్పడటం ప్రజాస్వామ్యానికి చట్టానికి గొడ్డలి పెట్టు అని జిల్లా కాంగ్రెస్ నాయకులు గురజాల గోపి అన్నారు శనివారం మణుగూరు కాంగ్రెస్ పార్టీ రేణుక చౌదరి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కమలాపురం గ్రామస్తులు ఇసుక లారీలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దీనివల్ల స్కూలు విద్యార్థులకు బాటసారిలకు రైతులకులి స్థానికులకు చాలా ఇబ్బందికరంగా ఉందని పేర్కొన్నారు సందర్భంగా మాట్లాడుతూ సమస్యను పరిష్కరించాల్సిపోయి పోలీసుల సమక్షంలోనే బాధితుడుపై తీవ్రంగా దాడి చేయడం సమంజసం కాదని ఇలాంటి సంఘటనలి పునరావృతం అయితే రోడ్లపై బట్టలు ఊడదీసి కొడతామని ఘాటుగా హెచ్చరించారు వెంటనే కమలాపురం ఇసుకలి ర్యాంపును రద్దుచేసి కమలాపురం గ్రామస్తుల సమస్యను పరిష్కరించాలని కోరారులిఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఎండి షరీఫ్ పింగళి మాధవరెడ్డి చారి,రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనం సరోజ మహిళా సీనియర్ నాయకులు ఎండి షబానా కోరి శ్యామల మరియు రెడ్డి బోయిన రేణుక దేరంగుల కన్నాపురం వసంత కన్నాపురం శైలజ డాకూరి సౌజన్య పార్టీ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ప్రమాద బాధితుడిని పరామర్శించిన ఎమ్మెల్యే

**టీ మీడియా, అక్టోబర్ 11, సింగరేణి (కారేపల్లి) :** కారేపల్లి మండలం తులిస్యతండాకు చెందిన లకావత్ ఆకాష్ రెండు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి ఖమ్మంలోని ప్రయివేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కాంగ్రెస్ నాయకులు సపావట్ నాగులు నాయక్ ద్వారా విషయం తెలుసుకున్న వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ శనివారం ఆసుపత్రిలో ఆకాష్ను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందిచాలని సూచించారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన సిపిఎం నేతలు

**టీ మీడియా, అక్టోబర్ 11,సింగరేణి(కారేపల్లి):** అమరజీవి కామ్రేడ్ వినోదరావు రవికుమార్ – అరుణ దంపతుల కుమార్తె మాధవి వివాహ వేడుక బాజుమల్లాయిగూడెం లో శనివారం జరిగింది. ఈకార్యక్రమానికి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మెరుగు సత్యనారాయణ, మండల కార్యదర్శి కే.నరేంద్ర, వజ్జా రామారావు, ఐద్వా డివిజన్ అధ్యక్షురాలు కొండబోయిన ఉమావతి, సీపీఎం నాయకులు మన్నెం బ్రహ్మయ్య, మద్దెల నాగయ్య, వల్లబోయిన కొండలరావు, పూల బాయమ్మ. సరస్వతి, రాణి, సుగుణమ్మ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.



## మానవత్వం చాటుకున్న ఉపాధ్యాయురాలు

**టి మీడియా, అక్టోబర్ 11,పినపాక ప్రతినిధి:**
కరకగూడెం మండలంలోని తాటిగూడెం గ్రామానికి చెందిన కొమరం నాగేశ్వరరావు (40) అనారోగ్యంతో ఇటీవల హైదరాబాద్ గాంధీ ప్రభుత్వ హాస్పటల్ లో మృతి చెందాడు. మృతుడికి భార్య ముగ్గురు కూతుళ్లు ఉన్నారు. ఆ కుటుంబం పెద్దదిక్కును కోల్పోవడంతో దిక్కు తోచని స్థితిలో ఉన్న ఆ కుటుంబ పరిస్థితి తెలుసుకుని, హృదయ విచారకర సంఘటన గుర్తు చేసుకుంటూ, వాజేడు మండలం పెద్దగొల్లగూడెం గ్రామం ఏ జి హెచ్ ఎస్ పాఠశాల ఉపాధ్యాయురాలు పూనెం రోజారాణి మృతుడి కుటుంబానికి సహాయం చేయాలనే మానవతా దృక్పథంతో 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. కష్టాల్లో ఉన్న ప్రతి కుటుంబానికి అండగా నిలవాలని, కష్టాలు ఎవరికీ చెప్పిరావని, సమాజంలో జీవించే ప్రతి వ్యక్తి మానవతా విలువల ను కలిగి వుండాలని అన్నారు.

## బిఆర్ఎస్, బీజేపీ ల కుట్రలతో బీసీలకు అన్యాయం

**-ఓరుగంటి బిక్షమయ్య**



**టి మీడియా, అక్టోబర్ 11,పినపాక ప్రతినిధి:**బిఆర్ఎస్, బిజెపి కుట్రల వల్లనే రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు కేటాయించిన 42 శాతం రిజర్వేషన్లు వాయిదా పడినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య అన్నారు.శనివారం ఆయన మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలనే ఉద్దేశ్యంతో శాస్త్రీయంగా కులగణన సర్వే నిర్వహించడంతో పాటు, బీసీ బిల్లును అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగిందన్నారు.
బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన చట్టాలే బీసీ రిజర్వేషన్లకు ఉరి తాడుగా మారిందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల విషయంలో బీఆర్ఎస్, బీజేపీ లకు చిత్తశుద్ధి లేదన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బీసీ బిల్లుకు అడ్డు చెప్పడంతో నే రాష్ట్ర గవర్నర్ ఆరు నెలలుగా బీసీ బిల్లును పెండింగ్ లో పెట్టాడని ఆరోపించారు. బీసీల నోటి కాడి ముద్ద లాక్కున్న బీజేపీ, బీఆర్ఎస్ లకు ప్రజా క్షేత్రంలో తగిన శాస్తి తప్పదని అన్నారు.

## కొట్టే అన్నమ్మకు నివాళులర్పించిన దాసరి శ్రీనివాస్



**టి మీడియా,అక్టోబర్ 11,కొనిజర్ల:** ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం చిన్నగోపతి గ్రామంలో వృద్ధాప్యం తో ఈనెల 1వ తేదీన కొట్టే రాజశేఖర్ తల్లి కొట్టే అన్నమ్మ అకాల మరణం చెందారు. ఈసందర్భంగా శనివారం రోజున గ్రామంలో అన్నమ్మ దశదిన కర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గజరైన మాలమహానాడు జిల్లా అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ రావు,అన్నమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో సంఘం నాయకులు జమ్మి వీరబాబు, చింతపల్లి వెంకన్న,దామాల వెంకటేశ్వర్లు, దశరథం పాల్గొన్నారు.

## మిత్రుని కుటుంబానికి సాయం



**టీ మీడియా, అక్టోబర్ 11, సింగరేణి (కారేపల్లి) :** రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మిత్రుని కుటుంబానికి చిన్ననాటి మిత్రులు శనివారం సాయం అందజేసి ధైర్యం చెప్పారు. కారేపల్లి మండలం పేరుపల్లి కి చెందిన యువకుడు సిరికొండ కృష్ణరావు కొద్ది రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు.మృతుడు 2000– 01 సంవత్సరంలో కారేపల్లి హైస్కూల్లో పదవ తరగతి చదివాడు. అనాటి స్నేహితుల బృందం వాట్సాప్ ద్వారా సేకరించిన రూ.13 వేలు నగదును శనివారం ఆ గ్రామ పెద్ద మనుషుల సమక్షంలో బాధితుడు కుటుంబానికి అందించారు. స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచిన మిత్ర బృందాన్ని గ్రామస్తులు అభినందించారు.

## సమస్యలు పరిష్కరించేందుకు కృషి

**-ఎమ్మెల్యే కూనంనేని**

**టీ మీడియా, అక్టోబర్ 11, కొత్తగూడెం :** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నానని, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే విషయంలో రాజీ పడబోనని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. శనివారం ఎమ్మెల్యే పట్టణంలోని పోస్టాఫీస్ సెంటర్ నుంచి హేమచంద్రపురం గ్రామానికి వెళ్ళే రోడ్డును మున్సిపల్, సింగరేణి, ఎలక్ట్రికల్, మిషన్ భగీరథ అధికారులతో కలిసి పరిశీలించారు. శేషగిరినగర్ గ్రామానికి వెళ్లే ఈ ప్రధాన రోడ్ అంతా గతుకుల మయంగా మారి ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులుపడుతుండగా, ఈ రోడ్ నిర్మాణానికి సింగరేణి యాజమాన్యంతో మాట్లాడి సుమారు రూ.2.50కోట్ల నిధులను మంజూరు చేయించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.డబుల్ లైన్ రోడ్ వేయాలంటే భారీ వృక్షాలు అడ్డుగా ఉన్నాయని, అదే విధంగా ఈ శేషగిరినగర్ గ్రామం మీదుగా పట్టణానికి మిషన్ భగీరథ పైపులైన్ సైతం ఉందని దీనిపై చర్చించి ఏ విధంగా పనులు చేపట్టాలనే అంశంపై చర్చిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. వీలైనంత తొందరలోనే క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించి రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు చర్యలు చేపట్టాలని, అదే విధంగా బస్టాండ్ సెంటర్ నుంచి రైటర్ బస్తీలోని త్రిమాతా శక్తి దేవాలయం వరకు రోడ్ వెడల్పు చేసి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసేలా ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు.ఈ పరిశీలన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కోడూరు సుజాత, సింగరేణి డీవైజీఎం(సివిల్) సూర్యనారాయణ, ఎస్ఈ రాజేంద్రప్రసాద్, టీఎస్ఎన్పీడీసీఎల్ డీఈ రంగస్వామి, ఏడీఈ హేమచంద్రబాబు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా, వంగా వెంకట్, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ ఇసుకతో వనరులకు, ప్రాణాలకు హని.



**టి మీడియా, అక్టోబర్ 11,ముదిగొండ :** స్థానిక పోలీస్ స్టేషన్ కి మరియు తహసీల్దారుకి అక్రమ ఇసుక తొలకాలపై ఫిర్యాదు చేసిన మండల జాతీయ హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు యూత్ లీడర్ మల్లారపు ఉపేందర్. అతి నిర్లక్ష్యంతో అతి వేగంగా గ్రామాలలో ప్రయాణం ఇసుక ట్రాక్టర్లులను చూసి జంకుతున్న గ్రామస్థులు...లి మండలలో అడ్డగోలుగా అక్రమంగా ఇసుకను తరిలిస్తే సహించేది లేదు. తరలిస్తే వెంటనే పోలీసు శాఖకు, రెవిన్యూ శాఖకు సమాచారం ఇవ్వగలరు... అక్రమ ఇసుక తోలకాలలో మైనర్లే డ్రైవర్లు. చదువులు పక్కన పెట్టి డ్రైవర్లుగా మారుతున్న వైనం...ప్రభుత్వం అదేశాల మేరకే ఇసుకను తరిలించాలి అధికారుల అదేశాలను పాటించాలి...ముఖ్యంగా ముదిగొండ మండల ప్రజలకు తక్కువ రేటుకు నిత్యం ఇసుకను అందుబాటులో ఉంచాలి.మండల ప్రజలకు ఇసుకకు ఇబ్బందులు పెట్టకుండా ప్రభుత్వం పద్దతిలో ఇసుకను తొలాలి.ప్రభుత్వ అదేశాలు పాటించకుండా అడ్డగోలుగా అక్రమంగా ఇసుకను తరిలిస్తే సహించేది లేదు... చట్టపరమైన చర్యలు తప్పవు అన్నారు.

## హెడ్ కానిస్టేబుల్‌కు ప్రమోషన్



**టి మీడియా, అక్టోబర్ 11,ముదిగొండ :** ముదిగొండ పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న ఎం.డి. అబ్దుల్ కలీక్ ఏఎస్ఐగా పదోన్నతి పొందారు. ఆయనకు వచ్చిన ప్రమోషన్ అనంతరం అదే ముదిగొండ పోలీస్ స్టేషన్‌లో కొత్తగా ఏఎస్ఐగా బాధ్యతలు స్వీకరించారు. సీఐ మురళి ఉన్న స్థలంలో పని చేసే అవకాశం రావడం తనకు ఎంతో ఆనందంగా ఉందని అబ్దుల్ కలీక్ తెలిపారు. పోలీసు సిబ్బంది, సహచరులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.



## పారిశుధ్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ

**టి మీడియా, అక్టోబర్ 11,పినపాక ప్రతినిధి:**
దోసపాటి కళ్యాణ్ కల్కి వివాహాన్ని పురస్కరించుకొని శనివారం అశ్వాపురం గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులకు ప్రముఖ వ్యాపారవేత్త, శ్రీ శివ కామేశ్వరి గ్రూప్స్ డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వరరావు ఉచితంగా నూతన దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పారిశుధ్ధ్య కార్మికులు పిచ్చేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపారు.

## యజ్ఞంలాగా పారిశుధ్ధ్య పనులు

ప్రత్యేక పారిశుధ్ధ్య నిర్వహణకు అవసరమైన అదనపు కార్మికులు, జెసీబీలు, ట్రాక్టర్, స్వీపింగ్ యంత్రాలను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు.నగర వ్యాప్తంగా ఉన్న డ్రైయిన్ ల పూడికతీత పనులు చేపట్టాలని అన్నారు. ఏ రోజు తీసిన పూడికతీత అదే రోజు అక్కడి నుంచి తొలగించేలా కార్యాచరణ రూపొందించాలని అన్నారు. పబ్లిక్ పార్క్, బస్ స్టాప్స్, పబ్లిక్ టాయిలెట్స్ పూర్తిగా శుభ్రం చేయాలని అన్నారు. రోడ్డు మీద నిర్మాణ వ్యర్థాలు, ఎక్కడ పిచ్చి మొక్కలు లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. నగరంలో ఉన్న ఫుట్ పాత్ లు, కూడలిలు, డివైడర్ లు శుభ్రంగా ఉంచాలని అన్నారు. ప్రధాన రహదారిపై ఎక్కడా గుంతలు లేకుండా, అధునిక టెక్నాలజీ జోడించి నిర్ధిష్టమైన మరమ్మత్తు పనులు చేయాలని, నగరంలో పారిశుధ్ధ్య నిర్వహణ యజ్ఞం లాగా ప్రత్యేక పారిశుధ్ధ్య డ్రైవ్ 10 రోజుల పాటు కొనసాగించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమీషనర్ అనిల్ కుమార్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, గ్రీనరీ అధికారిణి రాధిక, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు, సూపర్వైజర్ లు, జవాన్ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రౌడీ(ప్రభుత్వ) టీచర్ సస్పెండ్

దూషించి, సీసీ టివి కెమెరాలను ధ్వంసం చేసిన ఆరోపణలపై, కొణిజర్ల పోలీస్ స్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదయినట్లు జిల్లా విద్యాధికారిణి అన్నారు. తెలంగాణ సివిల్ సర్వీస్ కండక్ట్ రూల్స్‌కు విరుద్ధంగా ప్రవర్తించినందుకు, తన చట్టబద్ధమైన విధుల నిర్వహణలో నిర్లక్ష్యం, శాఖ ప్రతిష్టను భంగపరిచే చర్యలకై సస్పెన్షన్ చేస్తున్నట్లు ఆ ఉత్తర్వుల్లో జిల్లా విద్యాధికారిణి పేర్కొన్నారు.

# కాంగ్రెస్ పేదల పక్షపాతి ప్రభుత్వం

- మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- తిరుమలాయపాలెంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**టి మీడియా, అక్టోబర్ 11, తిరుమలాయపాలెం**
మండలంలోని పేదల పక్షపాతి, వారికి అండగా పనిచేసే ప్రభుత్వమే మన ఇందిరమ్మ ప్రభుత్వమని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం తిరుమలాయపాలెం మండలంలో పర్యటించిన మంత్రి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. పాతర్లపాడు గ్రామంలో పాతర్లపాడు నుండి లకావత్ తండా వరకు రూ.1.32 కోట్ల అంచనా వ్యయంతో బీటీ రోడ్డు, జోగులపాడు గ్రామంలో జోగులపాడు నుండి తిలావత్ తండా వరకు రూ. 90 లక్షల అంచనా వ్యయంతో బీటీ రోడ్డు, రూ.10 లక్షల అంచనా వ్యయంతో అంతర్గత సీసీ రోడ్లు, జల్లేపల్లి గ్రామంలో రూ. 30 లక్షల అంచనా వ్యయంతో అంతర్గత సిసి రోడ్లు, హైదర్ సాయిపేట గ్రామంలో రూ. 10 లక్షల అంచనా వ్యయంతో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపనలు చేశారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడే నాటికి ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలులో వెనక్కి తగ్గడం లేదని అన్నారు. ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామన్నారు. 25 లక్షల మంది రైతులకు 2 లక్షల వరకు రుణమాఫీ క్రింద 21 వేల కోట్లు ప్రభుత్వం ఏర్పడ్డ 9 నెలల్లోనే అందించామన్నారు. రైతు భరోసా సహాయం 12 వేలకు పెంచినట్లు, పోయిన నెలలో ఒకేసారి 9 రోజుల్లో 9 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం సరఫరా, 11 లక్షల నూతన రేషన్ కార్డుల జారీ, పాత రేషన్ కార్డులలో 17 లక్షల కొత్త పేర్లు నమోదు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. సన్న వడ్లు పండించిన రైతులకు మద్దతు ధరతో పాటు క్వింటాకు రూ.500 బోనస్ మొదటి విడత అందించామని, రెండో విడత అందించనున్నట్లు అన్నారు. గత ప్రభుత్వం పేదలకు సొంతిల్లు అందించే పథకం నిర్లక్ష్యం చేసిందని, ప్రజా ప్రభుత్వంలో 22 వేల 500 కోట్లతో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని అన్నారు. పాలేరు నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామన్నారు. రాబోయే 3 సంవత్సరాలలో మూడు విడతల్లో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని అన్నారు. ప్రతి సోమవారం ఇళ్ళు కట్టుకున్న స్టేజిని బట్టి డబ్బులు లబ్దిదారుని ఖాతాలో జమ చేస్తున్నామన్నారు. విద్య, వైద్యానికి ప్రజాప్రభుత్వం పెద్ద పీట వేసిందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బిఎస్ఇ యాకోబు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, పీఆర్ ఈఈ మహేష్ బాబు, ఎంపీడీవో షేక్ శీలార్ సాహెబ్, కాంగ్రెస్ జిల్లా నాయకులు మందడి ఇజ్రాయిల్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి, మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నంద్యాల శ్యాంసుందర్ రెడ్డి, జడల నగేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు, మాజీ జెడ్పిటిసి బెల్లం శ్రీనివాస్, తిరుమలాయపాలెం మండలం మాజీ ఎంపీపీలు, బోడ మంగీలాల్ నాయక్, కొప్పుల అశోక్, నల్లబెల్లి లింగన్న మిరియాల విక్రమ్ రెడ్డి, వెన్నం సుధాకర్ రెడ్డి, లంజపల్లి శ్రీనివాస్, గుగ్గిళ్ళ అంబేద్కర్ పాల్గొన్నారు.

# మహిళా హక్కులను కాపాడుకుందాం...

- ఐద్వా రాష్ట్ర కోశాధికారి మాచర్ల భారతి
- బీజేపీ పాలిత రాష్ట్రాలలో మహిళపట్ల వివక్ష
- బండి పద్మ, మెరుగు రమణ






**టి మీడియా, అక్టోబర్ 11, ఖమ్మం**
మహిళల హక్కులను కాపాడడంలో ఐద్వా కార్యకర్తలు ముందుండాలని ఐద్వా రాష్ట్ర కోశాధికారి మాచర్ల భారతి అన్నారు. ఐద్వా ఖమ్మం జిల్లా నాలుగో మహాసభ ఖమ్మంలోని మంచికంటి భవన్లో పత్తిపాక నాగ సులోచన, షేక్ మెహరున్నిసా బేగం అధ్యక్షతన శనివారం నిర్వహించారు. మహాసభల ప్రారంభ సూచికంగా ఐద్వా పతాకాన్ని ఆవిష్కరించారు. సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో ముందున్నప్పటికీ ఇప్పటికీ వారిపై వేధింపులు, లైంగిక దాడులు, వివక్ష ఇంకా కొనసాగుతున్నాయని అన్నారు. వీటికి వ్యతిరేకంగా కార్యకర్తలు ఉద్యమించి, మహిళల హక్కుల పరిరక్షణ కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. ఐద్వా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బండి పద్మ, మెరుగు రమణ మాట్లాడుతూ బీజేపీ పాలిత రాష్ట్రాలలో మహిళలపై వివక్ష రెట్టింపు స్థాయిలో ఉంటుందని విమర్శించారు. మతం పేరుతో కేంద్ర ప్రభుత్వం ప్రజలను విడదీస్తూ కుళ్లు రాజకీయాలు చేస్తుందని మండిపడ్డారు. 2026 జనవరి 25 నుండి 30వ తేదీ వరకు జరిగే ఆలిండియా ఐద్వా మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఐద్వా నాయకులు కత్తుల అమరావతి, గుడిమెట్ల రజిత, ఫరీదా, అమీనా, బీబీ, రమ, నాగమణి, పద్మ, పావని, కుమారి, మంగ పాల్గొన్నారు.

**ఐద్వా నూతన కమిటీ ఎన్నిక**
ఐద్వా ఖమ్మం డివిజన్ నూతన కమిటీ శనివారం మహాసభల్లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఖమ్మం డివిజన్ అధ్యక్షురాలిగా భాగం అజిత, కార్యదర్శిగా పత్తిపాక నాగ సులోచన ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ మహిళల హక్కుల సాధన కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. ఖమ్మం డివిజన్లో ఐద్వాను బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని చెప్పారు.

## కేఎస్ఆర్ కన్ను పడితే...

**(మొదటిపేజీ తరువాయి)**

**అన్నీ కేఎస్ఆర్ నే.**




2024 సెప్టెంబర్ 9న నగరంలోని ఒక సా మిల్‌లో హైదరాబాద్ బండ్లగూడాకు చెందిన ఎం.డి. తార్‌కు కేఎస్ఆర్ అనే వ్యక్తి సరఫరాదారుగా జీఎస్టీ బిల్లు తయారు చేశారు. 14 టన్నులు, రూ.28,000 ఖరీదుగా పేర్కొన్నారు. జీఎస్టీ లైసెన్స్, సరుకు కొన్న సా మిల్ యజమాని, బిల్లు పై సంతకం చేసిన అధికారి, చివరకు కలప రవాణా చేసిన లారీ యజమాని ం అందరూ కే.ఎస్.రావు (ఒకే వ్యక్తి) కావడం గమనార్హం. రూ.28,000 విలువ మాత్రమే చూపించడం, వంట చెరకుగా పేర్కొనడం వల్ల జీఎస్టీ చెల్లించాల్సిన అవసరం కూడా లేకుండా 'జీరో'గా చూపించారు. వాస్తవానికి 20 టన్నుల మోద్దులు కలప ఉందని తెలిసింది. ఇదే తరహాలో కంప్యూటర్ బిల్లులు ఒకే పేరుతో వందల సంఖ్యలో కేఎస్ఆర్, తార్ పేర్లతో తయారు చేసి వాటికి పెన్నుతో తేదీలు వేస్తున్నారు. అసలు కంప్యూటర్ బిల్లయితే కంప్యూటర్‌లోనే తేదీ కూడా వస్తుంది.

(గుట్టు విప్పిన వేబ్రిడ్జి బిల్లులు ం మరో కథనంలో)